క్లుప్తంగా

కుమారస్వామికి విశేషపూజలు



శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమ రాంబామల్లికా ర్జునస్వామివార్ల ఆలయ ప్రాంగ ణంలోని కుమా రస్వామి ఉపాల యంలో మంగ ళవారం ఈఓ ఎస్ లవన్న, అర్చకులు విశేషక్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయ ణాలు చేశారు. స్వామివారికి పంచామృతాలు, వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

మూడో రోజు కుంభాభిషేకం



హోమంలో పాల్గొన్న భక్తులు

నందికొట్కూరు: పట్టణంలోని వాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో మూడో రోజు కుంభా భిషేకం, సంప్రోక్షణ కార్యక్రమం ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో మంగళవారం కొన సాగాయి. ఉదయం నుంచి అమ్మవారికి విశేష అభిషేకం, హోమములు, ఉదకశాంతి, అగ్ని ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసా దములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాగసత్యనారా యణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి జీలుగ విత్తనాల పంపిణీ

మహానంది: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు జీలుగ విత్తనాలను సబ్సిడీ ధరలపై పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసా యశాఖ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. మం గళవారం ఆయన మాట్లాడుతూ మహానంది మండలానికి 350 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు మంజూరయ్యాయన్నారు. కావాల్సిన వారు రైతు భరోసా కేంద్రాల్లో పాసుపుస్తకం, ఆధార్ కార్డులతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. క్వింటా జీలుగ విత్తనాల పూర్తి ధర రూ.7,900 ఉందని, సబ్సిడీతో రూ. 3,950కి అందిస్తార న్నారు. రైతులకు ఎకరాలకు పది కిలోల చొప్పున ఐదు ఎకరాలు ఉన్న రైతుకు 50 కిలోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహా నంది మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 8,500 ఎక రాల వరి సాగవుతుందన్నారు. భూసారం తగ్గి పోతున్న నేటి రోజుల్లో జీలుగవిత్తనాలను నేలలో కలియదున్నడం వలన భూసారం పెరుగుతుందన్నారు.

ఉపాధి కూలీలు కదిలిరావాలి

కొత్తపల్లి: ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకు నేందుకు ఉపాధి కూలీలు కదిలిరావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, మండల కార్యదర్శి ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మండ లంలోని సింగరాజుపల్లి, పెద్దగుమ్మడాపురం, ముసలిమడుగు గ్రామాల సమీపంలో ఉపాధి పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సవరణలు తీసుకొచ్చి నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు ఈ నెల 15న నంద్యాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు వేల సంఖ్యలో కూలీలు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు జగదీష్, పుల్లయ్య, నరేంద్ర, యూత్‌ఫర్ యాంటీ కరప్షన్ జిల్లా నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ పాల్గొన్నారు.

మహానందిలో భక్తుల సందడి



మహానందీశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మహానంది: వేసవిసెలవులు ఉండటంతో మహానంది ఆలయం భక్తులరద్దీతో నిత్యం కళ కళలాడుతోంది. ఈ మేరకు మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్థానిక కోనేర్లలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీదేవి, మహా నందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేసవి రద్దీ దృష్ట్యా ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా దర్శనం కల్పిస్తూ అధికారులు నిర్ణయం తీసు కున్నారు.

మహానందిలో వర్షం

మహానంది: ఆలయ పరిసరాల్లో మంగళవారం మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వర్షం కురి సింది. వరుసగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పుష్కరి ణిలో స్నానం చేసే భక్తులు వేసవితాపం తీర్చు కోవడంతో పాటు వర్షం రావడంతో అమితా నందం వ్యక్తం చేస్తూ సేదతీరారు.

తుప్పు పడుతున్నాయ్‌!

- వివిధ కేసుల్లో పోలీసులకు పట్టుబడిన వందలాది వాహనాలు
- విడిపించుకొని వెళ్లని యజమానులు
- స్టేషన్లలోనే మగ్గుతున్న వైనం



జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్‌లో తుప్పు పడుతున్న వాహనాలు

జూపాడుబంగ్లా : నందికొట్కూరు పోలీసు సర్కిల్ పరిధిలో వివిధ కేసుల్లో గత మూడేళ్లలో వందలాది వాహనాలు పట్టుబడ్డాయి. అయితే వాటి యజ మానులు విడిపించుకొని తీసుకెళ్లకపోవడంతో ఆయా స్టేషన్ల ఆవరణలోనే మగ్గుతున్నాయి. ఎం డకు ఎండి, వానకు తడిసితుప్పుపట్టి పోతు న్నాయి.

సర్కిల్ పరిధిలో 300 వాహనాలు

సర్కిల్ పరిధిలోని ముచ్చుమర్రి, బ్రాహ్మణకొ ట్కూరు, మిడుతూరు, నందికొట్కూరు, జూపాడు బంగ్లా పోలీసుస్టేషన్ల పరిధిలో పలుకేసుల్లో గత మూడేళ్లలో దాదాపు 300 వాహనాలు పట్టుబ డ్డాయి. ఇందులో బైకులు, కార్లు, ఆటోలు ఉన్నాయి. కాగా వీటిలో నాటుసారా, అక్రమ మద్యం, రేషన్ బియ్యం అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదం, అనుమానిత వాహనాలే అధికం. ఈ వాహనాల కోసం వాటి యజమానులు ఇప్పటి దాకా పోలీసులను సంప్రదించలేదు. కాగా ఇలా క్లైమ్ చేసుకోని వాహనాలను కోర్టు ఆదేశాలు, పోలీసు ఉన్నతాధికారుల అనుమతులు తీసుకొని వేలం వేసి వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వానికి జమచే యాల్సి ఉంటుంది.

ఇప్పటి వరకు 120 వాహనాల వేలం

నందికొట్కూరు, బ్రాహ్మణకొట్కూరు, మిడు తూరు, ముచ్చుమర్రి, జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్ల పరిధిలో పట్టుబడిన వాటిలో ఇప్పటికి 120 వేలం వేశారు. ఇంకా 180 వాహనాలకు వేలాలు నిర్వహించలేదు. జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్ పరిధిలో రెండు, మూడేళ్ల కాలంగా పట్టుబడిన వాహనాలు 30 దాకా ఉన్నాయి. వీటికి వేలం వేయ కపోవడంతో పట్టుబడిన వాహనాలు ఎండకు ఎం డి, వానకు తడిసి తుప్పుపట్టిపోతున్నాయి.

త్వరలో వేలాలు నిర్వహిస్తాం

పట్టుబడిన వాహనాల యజమానులకు సర్కు లర్ జారీ చేస్తాం. వాటిని తీసుకెళ్తారా.. లేదా తెలుసుకుంటాం. వారి సమాధానాన్ని పరిగణ ణలోకి తీసుకుంటాం. ఆసక్తి చూపని వారి వాహనాలను వేలం వేసేందుకు ఉన్నతాధికారు లకు నివేదికలు పంపుతాం. ఎస్పీ ఆదేశాలు తీసుకొని త్వరలోనే వాహనాలకు వేలం పాటలు నిర్వహిస్తాం.

– సుధాకర్‌రెడ్డి, నందికొట్కూరు రూరల్ సీఐ

మహాకుంభాభిషేకానికి ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మహాకుంభాభి షేక మహోత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర ఉపము ఖ్యమంత్రి , దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను మంగళవారం ఆహ్వానించారు. మంగళవారం ఈఓ ఎస్ లవన్న, సహాయ కార్యని ర్వాహణాధికారి హరిదాసు, శ్రీశైల ప్రభ సంపాద కులు అనీల్‌కుమార్, వేదపండితులు గంటి రాధాకృ ష్ణమూర్తి తదితరులు విజయవాడ వెళ్లి మహాకుం భాభిషేకానికి రావాలని ఆహ్వానించారు. ఈ సం దర్భంగా దేవస్థానం అర్చకులు, వేదపండితులు ఉపముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించారు. అలాగే స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూప్రసాదా లను అందించి సత్కరించారు.

బిందుసేద్యంతో అరటిలో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న పీడీ సత్యనారాయణ

మహానంది: బిందుసేద్యం పరికరాలు ఉపయోగిం చి అరటి పంటలను సాగు చేయడం ద్వారా ఆశిం చిన మేరకు రైతులు లాభాలు పొందవచ్చని ఏపీఎం ఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గాజులపల్లెలో మంగళవారం బిందుసేద్యం సాగు, మార్కెటింగ్, యాజమాన్య పద్ధతులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డ్రిప్ పరికరాల ద్వారా అరటి మొక్కలకు తగినంత నీరు సమృద్ధిగా అందుతుందన్నారు. అలాగే నేటి ఆధునిక సాంకేతిక కాలంలో రైతులు పంటల సాగుతో పాటు మార్కెటింగ్‌లో నైపుణ్యం పెంపొం దించుకోవాలన్నారు. అకాల వర్షాల వలన పంట లను పూర్తిగా నష్టపోకుండా నివారణ చర్యలు తీసు కోవాలన్నారు. సకాలంలో ఎరువులు, సూక్ష్మపోష కాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ అనుభవాలకు తోడు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం యంత్రసేవా పథకం ద్వారా సాంకేతిక పరికరాలను అందిస్తుం దని, వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికా రులు నాగేశ్వరరెడ్డి, శ్రీధర్, వైఎస్సార్‌సీపీ నేత కొం డా మధుసూదన్‌రెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్లు పల్ల వి, ఇంద్రాణి, హరిత పాల్గొన్నారు.

మరింత బాధ్యతగా పనిచేయాలి

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- అధికారులు, వలంటీర్లు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి
- పడమర ప్రాతకోటలో గడప గడపకు మన ప్రభుత్వం



మైనార్టీ కాలనీలో నీటి సమస్యపై స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

పగిడ్యాల: ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధాన కర్తలుగా పనిచేస్తున్న అధికారులు, గ్రామ వలం టీర్లు ముఖ్యమంత్రికి రెండు కళ్లు అని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజ లకు చేరేందుకు విశేషంగా కృషి చేశారని, ఇక నుంచి కూడా మరింత బాధ్యతతో సమన్వయంతో పని చేయాలని కోరారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మాపురం సచివాలయం-1 పరిధిలోని పడమర ప్రాతకోట నందు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నంబర్ ప్రవేశ పెట్టారని, అధికా రులు మరింత జాగ్రత్తగా పనిచేయాలన్నారు. క్రమేపి స్పందన ఫిర్యాదులు తగ్గిపోయి 1902 అధి కమయ్యే అవకాశం ఉందన్నారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారం

గడప గడపలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించుకుంటూ రావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాబోయేది ఎన్నికల సమయమని ప్రతి సమస్య ఎంతో ప్రాముఖ్యమన్నారు. అధికారుల దృష్టికి వస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గ్రామంలో చాలా మంది తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పక్కా ఇళ్లు, పింఛన్లు, పక్ష వాతం రోగులకు రూ. 5 పింఛన్ ఇప్పించాలని, రేషన్‌కార్డు, రైతు భరోసా, జగనన్న వసతి దీవెన డబ్బులు పడలేదని ఫిర్యాదు వచ్చాయన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వెంటనే సం బంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజినీర్ ధనిబాబు, హౌసింగ్ డీఈ ప్రభాకర్, రూరల్ సీఐ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతీ, వైఎ స్సార్‌సీపీ ఎస్సీ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్. రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొ న్నారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ

కర్నూలు సిటీ: ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్, ఎం టెక్, పీజీ కోర్సులు పూర్తి చేసినా ఉద్యోగం పొందలే కపోతున్న యువతలకు ఉచిత శిక్షణ, వసతి సదుపా యాలు కల్పించనున్నట్లు కోర్స్ డైరెక్టర్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఆర్‌ఎస్ అధికారి బి.యాదగిరి, అమీలియో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ పినాక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీ ష్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెం ట్, జీకే, గ్రూప్స్, సివిల్ గైడెన్స్ కోర్సులలో 21 రోజుల పాటు ఉచితంగా కర్నూలు నగరంలోని సాయి సుబ్బయ్య రవీంద్ర హైస్కూల్ (బిషప్ చర్చి-నంద్యాల చెక్‌పోస్టు)లో శిక్షణ ఉంటుందని వివరిం చారు. పూర్తి వివరాలకు 91777 64147, 63010 95744 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పౌష్టికాహారం తీసుకోండి

గోస్పాడు: గర్భిణులు రక్తహీనతతో బాధ పడకుం డా పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యాధికారి గోపాల్ సూచించారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృ త్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు సరైన సమయానికి పౌష్టికాహారం తీసుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకే మం దులు వాడాలని సూచించారు.

ప్రజా వినతుల పరిష్కారంలో చొరవ చూపాలి

మహానంది: ప్రజా వినతుల పరిష్కారంలో వివిధ శాఖల అధికారులు చొరవ చూపాలని తహసీల్దార్ జనార్దన్‌శెట్టి ఆదేశించారు. తిమ్మాపురంలోని ఎం పీడీఓ కార్యాలయంలో మంగళవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శివనాగజ్యోతి, మహానంది ఎస్ఐ నాగేం ద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శాఖల వారిగా సిబ్బంది సమన్వ యంతో పనిచేసి సీఎం జగన్ ఆశయాలను నెరవే ర్చాలన్నారు. దీంతో పాటు బుక్కాపురంలోని సచి వాలయంలో వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, తిమ్మాపురంలో సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

పగిడ్యాల: దేశంలోని అన్ని రాష్ట్రాలలో స్వయం సహాయక సంఘాల పుస్తక నిర్వహణ ఒకేలా ఉం డేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లోకోస్ యాప్‌పై వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం శ్రీనివా సులు విలేజ్ బుక్‌కీపర్లకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. రెండు రోజులుగా స్థానిక వైఎస్సార్ క్రాం తి పథం కార్యాలయంలో చేపట్టిన శిక్షణా కార్యక్ర మానికి మండలంలోని అన్ని గ్రామాల బుక్ కీపర్లు హాజరయ్యారు. ఏపీఎం మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో స్వయం సహాయక సంఘాల లావాదేవీల పుస్తక నిర్వహణ వేర్వేరుగా ఉందన్నారు. అయితే అన్ని రాష్ట్రాల్లో ఒకేలా పుస్తక నిర్వహణ ఉండాలని కేంద్రం ప్రభుత్వం లోకోస్ యాప్‌ను రూపొందిం చిందన్నారు.

800 లీటర్ల సారా ఊట ధ్వంసం



నల్లమలలో నాటుసారా బట్టీ వద్ద ఎస్ఐ, సిబ్బంది

మహానంది: నల్లమలలో నాటుసారా స్థావరాలపై మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ దృష్టి సారిం చారు. ఈ మేరకు రెండ్రోజుల నుంచి విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. తాజాగా మంగళవారం మహానంది గోశాల సమీపంలోని నల్లమల అడ విలో సిబ్బంది చంద్రశేఖర్, శేషులతో కలిసి మఫ్టీలో మరోసారి దాడులు చేశారు. సారా బట్టీ నిర్వాహ కులు సురసుర భూపాల్, ఆయన కుమారుడు శ్రీకాంత్ నిర్వహిస్తున్న బట్టీపై దాడులు చేసి 800లీటర్ల ఊటను ధ్వంసం చేసి, 30లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు ఇద్దరూ పరారు కాగా కూలీకి వెళ్లిన మండ్ల నరసింహులును పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మహానందిలోని ఈశ్వర్‌నగర్, పార్వ తీపురం కాలనీల్లో సుమారు 20 మందికి పైగా సారా విక్రేతులు ఉన్నట్లు సమాచారం.

అక్రమ మద్యం స్వాధీనం

మిడుతూరు: మండలపరిధిలోని అలగనూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని 37 క్వార్టర్ బాటిల్స్, 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మారు తిశంకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు అలగనూరు గ్రామానికి చెందిన పులివెందుల లక్ష్మన్న గౌడు తన ద్వి చక్రవాహనంపై 30 ఓల్డ్ అడ్మి రల్, 07 మాన్సన్ హౌస్ క్వార్టర్ బాటిల్స్, 5 లీటర్ల సారా తరలిస్తుండగా మిడుతూరు విద్యుత్ ఉపకేం ద్రం వద్ద అతనిని అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

కలెక్టర్‌కు ఆహ్వానం

నంద్యాల(అర్బన్): విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహా యాగానికి రావాలంటూ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్‌కు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. పత్రికను అందుకున్న కలె క్టర్ తప్పక హాజరవుతానని చెప్పారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి



గోన నాగరాజును అభినందిస్తున్న వివిధ సంఘాల నాయకులు

కర్నూలు అర్బన్: దళితులు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఏపీ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గోన నాగరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో నూతన వర్కింగ్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగరాజును వివిధ ప్రజా, దళిత, విద్యార్థి సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో తన బాధ్యతను మరింత పెంచిన అసోసి యేషన్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పర్యటించి సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని చెప్పారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్ సీహెచ్ బజారన్న, అధ్యక్షుడు వీఎం.వెంకటేశ్వర్లు ఉపా ధ్యక్షుడు సి.సుంకన్న, ప్రధాన కార్యదర్శి ఎస్.సుంకన్న, కోశాధికారి సంజీవ్, మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చేతిలో పాశుపతాస్త్రం

- సమస్యల పరిష్కారానికే 1902 టోల్ ఫ్రీ నంబర్
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమం వీక్షణ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నందికొట్కూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నం బర్ 1902 ప్రజల చేతిలో పాశుపతాస్త్రమని, సమ స్యలకు పరిష్కారం చూపేందుకే దీనిని తీసు కొచ్చారని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. మంగళ వారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగన న్నకు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగనన్న లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని వీక్షిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఎలాంటి సమస్యలున్నా టోల్ ఫ్రీ 1902 నంబరుకు కాల్ చేయాలన్నారు. ప్రభుత్వ సేవలకు సంబంధిం చిన సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. కార్యక్ర మంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీఓ శోభ రాణి, పశుసంవర్ధకశాఖ జేడీ వరప్రసాద్, ఎంఈఓ ఫైజున్నీసాబేగం, ఎంపీటీసీ సురేష్, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజ్, సింగిల్ విండో చైర్మన్ హుసేనయ్య, పాములపాడు వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటే శ్వర్లు తదితరులు హాజరయ్యారు.

మెరుగైన సేవలందించేందుకు టోల్ ఫ్రీ నంబరు

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎదు రయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగనన్న టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రవేశపెట్టారని మున్సి పల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగ నన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న ప్రతి అడుగు, ప్రతి ఆలోచన ప్రజా సంక్షేమం కోసమేన న్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు చిన్నరాజు, సురేష్, చాంద్‌బాషా, హమీద్. రవూఫ్, నాయబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉస్మాన్‌బేగ్ తది తరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకుందాం

పాములపాడు: ప్రజలు సమస్యలను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పి పరిష్కరిం చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిం చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీడీఓ సుమిత్రమ్మ, వాడాల సర్పంచ్ లత, ఎంఈఓ బాలాజీ నాయక్, హౌసింగ్ ఏఈ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగన న్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ సూచించారు. మంగళవారం స్థానిక కార్యా లయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమం లాంచింగ్ కార్యక్ర మంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఈఓఆర్డీ శ్రీనివాసులు నాయుడు, పీఓఎల్ఆర్ డీటీ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఏ సమస్య ఉన్నా 1902కు దయల్ చేయండి

జూపాడుబంగ్లా: ప్రజలకు సంక్షేమ పథకాలు అంద కపోయినా, పథకాల అమలులో ఏమైనా లోటు పాట్లు ఉన్నా, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అంద కపోయినా రైతులు, అక్కా, చెల్లెమ్మలు, అవ్వా, తాతలు ఏవరైనా 1902కు ఫోన్‌చేసి జగనన్నకు ఫిర్యాదు చేయవచ్చునని తహసీల్దార్ పుల్లయ్యయా దవ్, ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. మంగ ళవారం జగనన్నకు చెబుతాం కార్యక్రమం ప్రారం భాన్ని పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయం లో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ పోచా జగదీశ్వర రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, వివిధ గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి అధికా రులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో మద్యం సేవిస్తే జైలుకే

మహానంది: మహానంది దేవస్థానం పరిసరాల్లో మద్యం సేవిస్తే కటకటాలు తప్పవని ఎస్ఐ జి. నాగేం ద్రప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి ఆయన మాట్లాడుతూ గత రెండ్రోజుల వ్యవధిలో స్థానిక వైన్‌షాపు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవి స్తున్న పది మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. వాహనాల్లో, లాడ్జీల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడటం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

విద్యుత్ మోటారు చోరీ

పాములపాడు: మండల కేంద్రంలోని చెత్త సేకరణ కేం ద్రంలో విద్యుత్ మోటారు చోరీకి గురైనట్లు సర్పంచు మేకల భాగ్యమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎస్సీ కాలనీ శివారులో ఉన్న చెత్త నుం చి సంపద తయారీ కేంద్రంలో ఈ నెల 6వ తేదీ రాత్రి గాజు పెంకులకు వినియోగించే యంత్రంలోని విద్యు త్ మోటారును గుర్తు తెలియని వ్యక్తులు అపహరిం చారని చెప్పారు. దాని విలువ సుమారు రూ.25వేలు ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, ఎంపీడీఓ సుమిత్రమ్మ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

పిడుగుపాటుకు గుర్రం మృతి

రుద్రవరం: మండల పరిధిలోని పెద్దకంబలూరులో పిడుగు పాటుకు గుర్రం మృతి చెందింది. మంగళ వారం సాయంత్రం అయ్యే సరికి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని భారీగా గాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. ఈక్రమంలో పెద్దకంబలూరు ఎస్సీ కాల నీలో పిడుగు పడటంతో భూపాల్‌కు చెందిన గుర్రం అక్కడికక్కడే మృతి చెందింది.

జిల్లాస్థాయి చెస్ పోటీలు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక శ్రీ సంకల్ప్ ఒలంపి యాడ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన చెస్ పోటీలను చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ మంగ ళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9, 11 ఏళ్ల బాలబాలికలకు ఓపెన్ చెస్ పోటీలు నిర్వహించామన్నారు. ప్రతిభ కనబరిచిన 9ఏళ్లలోపు బాలబాలికలు కృష్ణా జిల్లాలో, 11ఏళ్లలోపు బాలబాలికలు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కార్య దర్శి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి

నంద్యాల(అర్బన్): ఈనెల 14న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన మేధావుల సదస్సును విజయవంతం చేయాలని జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు. స్థానిక సమాఖ్య కార్యా లయ ఆవరణంలో మంగళవారం ఆయన సద స్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు రవినాయక్, రవీంద్రనాయక్, శంకర్‌నాయక్, రామునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ ఫండ్ వసూలు చేయండి

కర్నూలు(రాజ్‌విహార్): ఉమ్మడి జిల్లాల్లో బకాయి ఉన్న వక్ఫ్ గుత్త సొమ్ము (ఫండ్)ను వసూలు చేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఇన్‌చార్జ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నూర్ సాహెబ్ సూచించారు. మంగళవారం ఆయన విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కర్నూ లుతో పాటు నంద్యాల జిల్లాల్లో ప్రతి ఏటా రావాల్సిన ఫండ్‌ను రాబట్టాలన్నారు. దీనితో పాటు అన్యాక్రాం తం అవుతున్న మసీదు, దర్గాల భూములను కాపాడా ల్సిన అవసరం ఉందని చెప్పారు.